# ప్రముఖ
# షరతులు మరియు నిబంధనలు

పూర్తి వివరాలకోసం
సంప్రదించండి www.hsbc.co.in

## 1. ఫీజులు మరియు ఛార్జీలు

### ఎ) ప్రవేశపు ఫీజులు మరియు వార్షిక సభ్యత్వపు ఫీజులు

ప్రవేశపు ఫీజులు మరియు వార్షిక సభ్యత్వపు ఫీజులు, ప్రాథమిక మరియు యాడ్-ఆన్ క్రెడిట్ కార్డు (ల)పై వర్తిస్తాయి. ఈ ఫీజులు, కార్డు హోల్డరుచే హెచ్ఎస్‌బిసి క్రెడిట్ కార్డు వాడబడిన ఆఫర్ పై ఆధారపడి ఉంటాయి. ఈ ఫీజులు, ఒకవేళ వర్తిస్తే, ఎవరైనా యాడ్-ఆన్ కార్డు హోల్డర్ (ల) ఫీజులతో సహా, కార్డుహోల్డరు యొక్క క్రెడిట్ కార్డు అకౌంటుకి, జారీచేసినప్పుడు/ తిరిగి ఇచ్చినప్పుడు ఛార్జి చేయబడతాయి మరియు సదరు ఛార్జీలు ఏనెలలో అది ఛార్జీ చెయ్యబడిందో, ఆ నెల క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్‌లో చూపబడతాయి. ఒకవేళ క్రెడిట్ కార్డు కనక రద్దు చేయబడితే, ఫీజు రీఫండ్ చేయడమనేది లభ్యం కాదు. ఈ కింద చూపిన టారిఫ్ షీటులో ప్రస్తుతపు ఛార్జీలు చూపబడ్డాయి.

### బి) క్యాష్ (రొక్కం) అడ్వాన్సు ఫీజు

కార్డు హోల్డరు భారతదేశంలోనూ, విదేశాలలోనూ, హెచ్ఎస్‌బిసి/వీసా/ మాస్టర్‌కార్డ్/సిర్రస్ ఏటిఎంల వద్ద ఇరవై నాలుగు గంటలూ, రొక్కం పొందేందుకు ప్రవేశ సౌలభ్యం కలిగి ఉంటాడు. సదరు క్యాష్ అడ్వాన్సులు పోస్టింగ్ చేసినప్పుడు, ట్రాన్సాక్షన్ (లావాదేవీ) మొత్తంలో 2.5%ని ట్రాన్సాక్షన్ ఫీజుగా (కనీసం రూ. 300లకు లోబడి) విధిస్తారు మరియు ఈ మొత్తం కార్డుహోల్డరుకి తన వచ్చే నెల స్టేట్‌మెంట్‌లో బిల్లు చేయబడుతుంది. ఈ ట్రాన్సాక్షన్ ఫీజు, హెచ్ఎస్‌బిసి వారి ఏకైక విచక్షణనుబట్టి ఆధారపడి ఉంటుంది. క్యాష్ అడ్వాన్సు ట్రాన్సాక్షన్లు, వర్తించే రేటువద్ద ఉండే ఒక ఫైనాన్సు ఛార్జీకి కూడా లోబడి ఉంటుంది. ఇది డబ్బు తీసుకున్న (విత్‌డ్రాయల్) రోజు నుండి దినసరి బకాయి మొత్తాలపై గణించబడుతుంది. ఈ ఫైనాన్సు ఛార్జీ, బిల్లింగ్ సైకిల్ యొక్క ఆఖరి తేదీనాడు క్రెడిట్ కార్డ్ అకౌంటుకి డెబిట్ చేయబడుతుంది.

HSBC
The world's local bank

సి) కొన్ని ట్రాన్సాక్షన్లకు విధించబడే సర్వీసు ఛార్జీలు

- సమయోచితంగా వర్తించే ఫీజులు మరియు ఛార్జీలు, కార్డుహోల్డర్‌కి అందజేయబడిన ప్రత్యేకమైన సేవలకు లేదా ఆమె/అతని కార్డు అకౌంటుకి సంబంధించి కార్డు హోల్డరు చేసిన డీఫాల్ట్‌లకి, కార్డ్‌హోల్డర్లచే చెల్లించబడాలి.
- టారిఫ్ స్ట్రక్చర్, హెచ్ఎస్‌బిసివారి ఏకైక విచక్షణ ప్రకారం సమయోచితంగా మార్పుకి లోబడి ఉంటుంది. ఫైనాన్స్ ఛార్జిలో మార్పులు (వడ్డీ రేట్లు) మరియు నియామక అవసరాల ఫలితంగా వచ్చినవాటిని తప్పనిచ్చి, సదరు మార్పులు, కనీసం ఒకనెల నోటీసు ఇవ్వబడే సంభావ్యతతో చేయబడతాయి.
- నం. 8/2009–ఎస్‌టి తేదీ ఫిబ్రవరి 24, 2009 నాడు జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం, మా ఫీజు, వడ్డీ మరియు ఇతర ఛార్జీలపై సర్వీసు టాక్స్ 10% + 2% ఎడ్యుకేషన్ సెస్ + 1% సెకండరీ మరియు హైయర్ సెకండరీ ఎడ్యుకేషన్ సెస్ వర్తిస్తాయి.
- ఒకవేళ కనీస బకాయి మొత్తం, బకాయి రోజునాటికి చెల్లించకపోతే, ఆలస్యపు చెల్లింపు (లేట్ పేమెంట్) ఛార్జీ వర్తిస్తుంది.
- ఒకవేళ బకాయి మొత్తాలు నియతీకరించబడిన క్రెడిట్ పరిమితిని అధిగమించితే ఓవర్‌లిమిట్ ఛార్జీలు వర్తిస్తాయి.

| టారిఫ్ షీట్ | |
|---|---|
| **స్టాండర్డ్ జాయినింగ్ ఫీజు (ప్రమాణిత ప్రవేశ రుసుములు)**<br>గోల్డ్/క్లాసిక్ | సున్నసున్న |
| **స్టాండర్డ్ అన్యువల్ ఫీజు (ప్రమాణిత వార్షిక రుసుములు)**<br>గోల్డ్<br>క్లాసిక్ | రూ. 2,000<br>రూ. 700 |
| **స్టాండర్డ్ అన్యువల్ ఫీజు**<br>**యాడ్ ఆన్ కార్డుకి**<br>గోల్డ్<br>క్లాసిక్ | రూ. 1,000<br>రూ. 350 |
| ఉచిత క్రెడిట్ పీరియడ్ | 52 రోజుల వరకు |
| విస్తారపు (ఎక్స్‌టెండెడ్) క్రెడిట్ మరియు క్యాష్ అడ్వాన్సులపై ఫైనాన్స్ ఛార్జీలు (క్లాసిక్ క్రెడిట్ కార్డులు) | 3.5% నెలకి(42% సాలీనా) ట్రాన్సాక్షన్ తేదీనుండి గణించబడుతుంది |
| విస్తారపు (ఎక్స్‌టెండెడ్) క్రెడిట్ మరియు క్యాష్ అడ్వాన్సులపై ఫైనాన్స్ ఛార్జీలు (గోల్డ్ క్రెడిట్ కార్డులు) | 3.3% నెలకి (39.6% సాలీనా) ట్రాన్సాక్షన్ తేదీనుండి గణించబడుతుంది |
| విస్తారపు (ఎక్స్‌టెండెడ్) క్రెడిట్ వాడకంపై కనీస చెల్లింపు | స్టేట్‌మెంట్‌లో మొత్తం బకాయిలో 5%, ప్లస్ బకాయి దాటిన లేదా ఓవర్ లిమిట్ మొత్తం, ఈ రెండింటిలో ఏది పెద్దదైతే అది, బిల్లింగు తేదీనాడు (రూ. 100ల కనీస మొత్తానికి లోబడి). షరతులు నిబంధనల ప్రకారం విస్తారపు (ఎక్స్‌టెండెడ్) క్రెడిట్‌పై వడ్డీ ఛార్జీ చెయ్యబడుతుంది. |

| | |
|---|---|
| డూప్లికేట్ స్టేట్‌మెంట్ (3 నెలల కన్నా పాతవి) | రూ. 100 ప్రతి స్టేట్‌మెంట్‌కి |
| ఒకవేళ చెక్ బౌన్స్ అయినా, స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్‌ని గౌరవించకపోయినా లేదా ఇసిఎస్ ద్వారా అసఫలమైన చెల్లింపులకి ఛార్జీ | రూ. 350 |
| క్యాష్ అడ్వాన్స్ లిమిట్ (క్రెడిట్ కార్డ్ అకౌంట్‌కి విరుద్ధంగా) | క్రెడిట్ పరిమితిలో 40% # |
| క్యాష్ అడ్వాన్స్‌లకి, మీ క్రెడిట్ కార్డు అకౌంట్‌కి విరుద్ధంగా హెచ్ఎస్‌బిసి బ్రాంచిలలోనూ మరియు ఏటిఎంలలోనూ, ట్రాన్సాక్షన్ ఫీజు | ట్రాన్సాక్షన్ మొత్తంలో 2.5% **(సవరించిన కనీసం మొత్తం రూ. 300 లకి లోబడి)*** |
| క్యాష్ అడ్వాన్స్‌లకి, మీ బ్యాంకు అకౌంట్‌కి విరుద్ధంగా విదేశాలలోని ఏటిఎంలలో, ట్రాన్సాక్షన్ ఫీజు | రూ. 100 |
| క్యాష్ విత్‌డ్రాల్‌కి, మీ బ్యాంకు అకౌంట్‌కి విరుద్ధంగా ఇండియాలోని హెచ్ఎస్‌బిసి కాని ఏటిఎంలలో ట్రాన్సాక్షన్ ఫీజు | సున్న |
| ఓవర్ లిమిట్ ఫీజు | రూ. 500 ప్రతి నెలా |
| లేట్ పేమెంట్ (ఆలస్యపు చెల్లింపు) ఫీజు (ఒకవేళ కనీస బకాయి మొత్తం కనక హెచ్ఎస్‌బిసివారికి బకాయి తేదీనాటికి చేరకపోతే ఛార్జీ చేయబడుతుంది) | కనీస బకాయి మొత్తంలో 50% (నెలకి కనీసం రూ. 400లకు మరియు గరిష్టం రూ. 750 లకు లోబడి) |
| సేల్స్ స్లిప్ రిట్రీవల్ (తిరిగి పొందడం)/ఛార్జిబ్యాక్ ప్రోసెసింగ్ ఫీజు | రూ. 225 |
| అవుట్ ఆఫ్ టౌన్ (నగరపు బయటి) చెక్కు ప్రోసెసింగ్/ కలెక్షన్ ఛార్జీ | రూ. 10,000 వరకు చెక్కు విలువకి రూ. 50<br>రూ. 10,001 నుండి రూ. 100,000వరకు చెక్కు విలువకి రూ. 100<br>రూ. 100,001కు పైనున్న చెక్కు విలువకి రూ. 150 |
| రీ-పేమెంట్ చెక్కు పికప్ (తిరిగి భర్తీ చెయ్యడం) ఛార్జీలు | రూ.35 ప్రతి చెక్కుకి |
| క్రెడిట్ కార్డు రీప్లేస్‌మెంట్ (తిరిగి భర్తీ చెయ్యడం) ఫీజు, (ఇండియాలో) | రూ. 100 |
| క్రెడిట్ కార్డు రీప్లేస్‌మెంట్ (తిరిగి భర్తీ చెయ్యడం) ఫీజు, (ఇండియాకి బయట) | రూ. 100 |
| కరెన్సీ కన్వర్షన్ (ద్రవ్యం మార్పిడి) ఛార్జీ, విదేశీ మారకపు ట్రాన్సాక్షన్లకి | 3.5% |
| ఇతర బ్యాంక్ ఏటిఎంలలో క్రెడిట్ కార్డుపై బ్యాలెన్సు గురించిన విచారణ | సున్న |
| క్రెడిట్ కార్డు అప్‌గ్రేడ్/ ట్రాన్స్‌ఫర్ ఫీజు | రూ. 99 ప్రతి అప్‌గ్రేడ్/ ట్రాన్స్‌ఫర్ ఫీజు |
| రివార్డుల రిడెంప్షన్‌కి హ్యాండ్లింగ్ ఛార్జీలు | రూ. 50 రిడెంప్షన్‌కి |

# లేదా సమయోచితంగా బ్యాంక్ వారిచే నిర్ణయించబడిన విధంగా

* ప్రస్తుత సమయంలోని రేటువద్ద కూడా ఫైనాన్స్ ఛార్జి వర్తిస్తుంది. ఉదా: మీరొక గడియారాన్ని రూ. 1200కి మార్చి1 నాడు మరియు ఒక నెక్లేస్‌ని రూ. 800కి మార్చి 10 నాడు కొన్నారు.

మీ కొనుగోళ్ళపై ఈ కింది వడ్డీ ఛార్జీ చేయబడుతుంది :

| | గోల్డ్‌క్రెడిట్ కార్డులు | క్లాసిక్‌క్రెడిట్ కార్డులు |
|---|---|---|
| 20 మార్చి స్టేట్‌మెంట్‌లో బకాయి ఉన్న తేదీ | రూ. 2000 | రూ. 2000 |
| బకాయి తేదీ 11 ఏప్రిల్ నాడు చేసిన చెల్లింపు | రూ. 100 | రూ. 100 |
| మిగిలినదాన్ని తర్వాతి వాటిలో చేర్చడం | రూ. 1900 | రూ. 1900 |
| వడ్డీ గణనలు (గోల్డ్‌కి 3.3% చొప్పున మరియు క్లాసిక్‌కి 3.5% చొప్పున)<br>ఎ) రూ. 1200లపై వడ్డీ, 41 రోజులకి (1 మార్చి నుండి 10 ఏప్రిల్ వరకు) | రూ. 53.38 | రూ. 56.61 |
| బి) రూ. 800లపై వడ్డీ, 32 రోజులకి (10 మార్చి నుండి 10 ఏప్రిల్ వరకు) | రూ. 27.77 | రూ. 29.46 |
| సి) రూ. 1900లపై వడ్డీ, 10 రోజులకి (11 ఏప్రిల్ నుండి 20 ఏప్రిల్ వరకు) | రూ.20.61 | రూ. 21.86 |
| 20 ఏప్రిల్ స్టేట్‌మెంట్‌లో విధించిన మొత్తం వడ్డీ | రూ. 101.77 | రూ. 107.93 |
| వడ్డీపై 10.3% చొప్పున సర్వీస్ టాక్స్ | రూ.10.48 | రూ.11.12 |
| 20 ఏప్రిల్ స్టేట్‌మెంట్‌లో బకాయి మొత్తం | రూ. 2012.25 | రూ. 2019.05 |

ప్రతి నెలా కనీస మొత్తాన్ని చెల్లిస్తూ ఉండడం పూర్తి బకాయి మొత్తం చెల్లించబడే వరకు మరియు ఆ తదనుగుణంగా ఈ విస్తరింపు అవధిలో మీ బకాయి మొత్తాన్ని చెల్లించేవరకు రీపేమెంటు (తిరిగి భర్తీచెయ్యడం) విస్తరింపుకి దారితీస్తుంది. ఉదా: ఒకవేళ బకాయి మొత్తం రూ. 5000 అయితేను మరియు మీరు మీ క్రెడిట్ కార్డుపై ఎటువంటి కొత్త ట్రాన్సాక్షన్లూ చెయ్యకుండా ఉంటేను, ఈ ప్రస్తుత టారిఫ్ స్ట్రక్చర్ ప్రకారం రీపేమెంట్ 7.5 ఏళ్ల వరకు విస్తరిస్తుంది.

**డి) వడ్డీ రహిత (గ్రేస్) పీరియడ్ (ఉదార అవధి)**

క్రెడిట్ కార్డు అకౌంటుకి ఎటువంటి ఫైనాన్స్ ఛార్జీ విధించకుండానే, కార్డు హోల్డర్లు 52 రోజుల వరకు ఫ్రీ క్రెడిట్‌ని పొందగలరు. ఇదెప్పుడు వర్తిస్తుందంటే, నెలసరి క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్‌లో చూపించిన విధంగా, చెల్లింపు బకాయి తేదీనాటికి, క్రెడిట్ కార్డు బకాయి మొత్తం పూర్తిగా చెల్లించబడితే. కాకపోతే, క్యాష్ అడ్వాన్స్ ట్రాన్సాక్షన్లకి ఉచిత క్రెడిట్ పీరియడ్ ట్రాన్సాక్షన్లు వర్తించవు.

**ఇ) ఫైనాన్స్ ఛార్జీలు**

కార్డ్‌హోల్డర్లు ''ఎక్స్‌టెన్డెడ్ క్రెడిట్ సదుపాయంని'' వాడుకోవాలంటే, నెలసరి క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్‌లో సూచించబడిన కనీస బకాయి మొత్తం చెల్లించాలి. ఈ కనీస చెల్లింపి బకాయిని సేట్‌మెట్‌లో బాకీ ఉన్న మొత్తం ప్లస్ మునుపటి బకాయిలు లేదా ఓవర్ లిమిట్ మొత్తం (ఉన్నట్లయితే) ప్రకారం 5%గా గణించబడుతుంది. ఎక్స్‌టెన్డెడ్ క్రెడిట్ నియమ నిబంధనల ప్రకారం వడ్డీ ఛార్జీ చెయ్యబడుతుంది.

- ఒకవేళ కార్డు హోల్డర్లు స్టేట్‌మెంట్ క్లోజింగ్ మొత్తం కంటే తక్కువ మొత్తాన్ని చెల్లించడం ద్వారా, ఎక్స్‌టెండెడ్ క్రెడిట్ సదుపాయాన్ని వాడుకోవాలంటేే, ఈ పూర్తి బకాయి మొత్తంపై, ప్రస్తుతం ఉన్న రేటు వద్ద, ట్రాన్సాక్షన్ తేదీ నుండి ఒక ఫైనాన్స్ ఛార్జీ విధించబడుతుంది. అన్ని కొత్త ట్రాన్సాక్షన్లపై తమతమ ట్రాన్సాక్షన్ల తేదీనుండి ఒక ఫైనాన్స్ ఛార్జీ విధించబడుతుంది.
- అన్ని క్యాష్ అడ్వాన్స్ ట్రాన్సాక్షన్లపైన, ఛార్జీలతో సహా, ప్రస్తుత సమయపు రేటులో, పూర్తి మొత్తం చెల్లింపబడే వరకు, ఒక ఫైనాన్స్ ఛార్జీ విధించబడుతుంది.
- ఫైనాన్స్ ఛార్జీలు ట్రాన్సాక్షన్ తేదీనుండి నెలకిః 3.3% చొప్పున (సాలీనా 39.6% చొప్పున) గోల్డ్ క్రెడిట్ కార్డులకి మరియు 3.5% చొప్పున (సాలీనా 42% చొప్పున) క్లాసిక్ క్రెడిట్ కార్డులకి లేదా బ్యాంకువారి సమయోచితంగా నిర్ణయించే మార్చబడిన రేట్లవద్ద గణించబడతాయి.

## 2. క్రెడిట్ పరిమితులు

- క్రెడిట్ లిమిట్ మరియు క్యాష్ విత్‌డ్రావల్ లిమిట్ (పరిమితి)లు (క్రెడిట్ పరిమితిలో 40% లేదా సమయోచితంగా బ్యాంక్ వారు నిర్ణయించేది) మీకు కార్డు డెలివరీ చేసినప్పుడు మరియు మీ నెలసరి కార్డు స్టేట్‌మెంట్‌లో సూచించిన విధంగా కూడా, మీకు తెలియజేయబడతాయి. లభ్యమయ్యే క్రెడిట్ లిమిట్ అనేది నెలసరి స్టేట్‌మెంట్‌లో భాగంగా సూచించబడుతుంది. బ్యాంక్ వారు, ఎటువంటి ముందు నోటీసు లేదా సూచన లేకుండా, క్రెడిట్ లిమిట్‌ని తగ్గించే హక్కు కలిగివుంటారు. కార్డు వాడుక, సమయోచితంగా జారీచెయ్యబడిన క్రెడిట్ లిమిట్స్‌ల అంగీకారంగా పరిగణించబడుతుంది.
- క్రెడిట్ పరిమితి అనేది ఏ సమయంలోనైనా క్రెడిట్ కార్డు అకౌంటుకి విరుద్ధంగా బకాయి ఉండే గరిష్ట మొత్తం.
- ఒకవేళ మొత్తం బకాయివున్న మొత్తం క్రెడిట్ పరిమితికన్నా ఎక్కువగా ఉంటే, క్రెడిట్ కార్డు పూర్తిగాను లేదా పాక్షికంగా ఫండ్ చేయబడినంత వరకు (నిధులు సమకూరేవరకు) ఈ పరిమితిని మించిన అన్ని కొనుగోళ్ళు/ క్యాష్ ట్రాన్సాక్షన్లు నిరాకరించబడతాయి.
- అకౌంటుపై ఆమోదించబడిన క్రెడిట్ పరిమితి ప్రాథమిక కార్డ్‌హోల్డర్ మరియు యాడ్–ఆన్ కార్డు హోల్డర్లమధ్య పంచుకోబడుతుంది.
- క్రెడిట్ కార్డు అకౌంటుపై లభ్యమయ్యే క్రెడిట్ పరిమితి, నియతీకరించిన క్రెడిట్ పరిమితి నుండి "పూర్తి బకాయి మొత్తాన్ని" తీసేస్తే వచ్చిన మొత్తం. ఏ సమయంలోనైనా తనకి లభ్యమయ్యే క్రెడిట్ పరిమితి గురించి కార్డు హోల్డరు బ్యాంక్ వారిని సంప్రదించాలి.
- సంతృప్తి కరమైన క్రెడిట్ కార్డు ఆపరేషన్లు ప్రారంభించిన ఆరు నెలల తర్వాత ఏ సమయంలోనైనా, కార్డు హోల్డరు తనకి నియతీకరించబడిన క్రెడిట్ పరిమితిని సమీక్షించవచ్చు.

## 3. బిల్లింగ్ మరియు పేమెంట్లు (చెల్లింపులు)

ఎ) కార్డుహోల్డరు ఎకౌంటు చెల్లింపులు ఈ క్రింద ఇవ్వబడ్డ విషయాల ప్రకారం చెల్లింపులు సెటిల్ చేయాల్సి ఉంటుంది–

1. కాష్ ట్రాన్సాక్షన్ల సర్వీసుల చార్జీలు*
2. రీటైల్ ట్రాన్సాక్షన్ల సర్వీసుల చార్జీలు*
3. యాన్యువల్ ఫీజు
4. ఆలస్యపు చెల్లింపు ఫీజు
5. ఓవర్ లిమిట్ ఫీజు
6. ఇన్స్టాల్‌మెంట్ హాండ్లింగ్ ఫీజు
7. ఇన్స్టాల్‌మెంట్ ప్రోసెసింగ్ ఫీజు
8. రిటర్న్ చెక్కు చార్జీలు
9. ఇన్స్యూరెన్సు ప్రీమియం
10. వడ్డీ చార్జీలు

ఎ. బాలన్సు ట్రాన్స్‌ఫర్ వడ్డీ
బి. కాషు ట్రాన్సాక్షన్ వడ్డీ
సి. కొనుగోలు ట్రాన్సాక్షన్ వడ్డీ

11. ప్రిన్సిపల్ మొత్తం

ఎ. బాలన్సు ట్రాన్స్‌ఫర్ ప్రిన్సిపల్
బి. కాషు ట్రాన్సాక్షన్ ప్రిన్సిపల్
సి. కొనుగోలు ట్రాన్సాక్షన్ ప్రిన్సిపల్

*ఈ క్రిందివి సర్వీసు చార్జీలతో కలిపి :

- కాషు సర్వీసు చార్జీలు

– కాషు అడ్వాన్సు ఫీజు
– సర్వీసు టాక్స్

- రీటైల్ సర్వీసు చార్జీలు

– కార్డు రీప్లేసుమెంటు ఫీజు
– స్టేట్‌మెంట్ రీప్రింట్ ఫీజు

- బాలన్స్ ట్రాన్స్‌ఫర్ ప్రోసెసింగ్ ఫీజు
- స్టాండింగ్ సూచనలు (ఎస్ఐ) ఫెయిల్డ్ ఫీజు
- స్టాండింగ్ సూచనలు (ఎస్ఐ) ఫీజు
- పిన్ మార్పు ఫీజు
- కార్డ్ బ్లాకింగ్ ఫీజు

బి) క్రెడిట్ కార్డు అకౌంటులో బకాయి బ్యాలెన్స్ ఉన్నట్లయితే, హెచ్ఎస్‌బిసి వారు నెలసరి ఐటెంవారీ స్టేట్‌మెంట్ ఆఫ్ అకౌంటుని చూపబడిన మెయిలింగ్ చిరునామాకి పంపుతారు. దీనిలో జమచేయబడిన చెల్లింపులు, గత స్టేట్‌మెంట్ నుండి కార్డుహోల్డర్ అకౌంటుకి డెబిట్ చేయబడిన ట్రాన్సాక్షన్లు సూచించబడతాయి. స్టేట్‌మెంట్ పొందకపోవడం వల్ల, కార్డుహోల్డరు బాధ్యతలు, అవసరాలు ప్రభావితం కావు.

సి) కార్డుహోల్డర్లు, స్టేట్‌మెంట్‌లో ముద్రించిన విధంగా, కనీస బకాయి మొత్తం అయిన 5% మాత్రమే చెల్లించాలని ఎంచుకోవచ్చు, మరియు అట్టి చెల్లింపు, స్టేట్‌మెంట్‌లో ముద్రించిన బకాయి తేదీకి ముందుగా పంపించాలి. ఒకవేళ చెల్లింపుని చెక్కుద్వారా చేసినట్లయితే, ఆ నిధులు (ఫండ్స్) బకాయి తేదీకి ముందే కార్డు అకౌంటులో రియలైజ్ చేయబడాలి. క్యారీఫార్వర్డ్ చేయబడిన బకాయి మొత్తాలపై గోల్డ్ క్రెడిట్ కార్డులకి నెలకి 3.3% చొప్పున (సాలీనా 39.6% చొప్పున) లేదా క్లాసిక్ కార్డులకి నెలకి  3.5% చొప్పున (సాలీనా 42% చొప్పున) లేదా సమయోచితంగా బ్యాంక్ వారిచే నిర్ణయించబడినట్లుగా, ఒక ఫైనాన్స్ ఛార్జి విధించబడుతుంది.

డి) కార్డుహోల్డర్లు తమ నెలసరి బాకీలని సెటిల్ చేసుకునేందుకు, ఈ కింది చెల్లింపు విధానాలనుండి ఎంచుకోవచ్చు:

- చెక్కు/డ్రాఫ్ట్ చెల్లింపు: చెక్కు/డ్రాఫ్ట్‌ని ''హెచ్ఎస్‌బిసి అకౌంట్ నం. XXXXX'' (కార్డు హోల్డర్ యొక్క 16 అంకెల క్రెడిట్ కార్డు నంబర్ని పేర్కొనండి). చెక్కుని/డ్రాఫ్టుని ఈ కింద సబ్‌మిట్ చెయ్యవచ్చు:

- ఇండియాలోని హెచ్ఎస్‌బిసి బ్రాంచిలు/ఏటిఎంల వద్ద ఉన్న డ్రాప్-బాక్సులు (బ్రాంచిలు/ఏటిఎంల పూర్తి జాబితాకై www.hsbc.co.in ని సందర్శించండి)
- స్కైప్యాక్ డ్రాప్ బాక్సులు (మీకు దగ్గర్లో ఉన్న స్కైప్యాక్ బ్యాక్సుల జాబితాకై www.hsbc.co.in ని సందర్శించండి)
- ద హాంగ్‌కాంగ్ అండ్ షాంఘై బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, క్లియరింగ్ డిపార్ట్‌మెంట్, ఎం.జి. రోడ్, ఫోర్ట్, ముంబయి 400 001కి మెయిల్ చెయ్యండి.

- క్యాష్ (రొక్కపు) చెల్లింపు: రొక్కపు చెల్లింపులని ఇండియాలోని ఏ హెచ్ఎస్‌బిసి బ్రాంచి వద్దనైనా చెయ్యచ్చు.
- స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్: ఒకవేళ కార్డుహోల్డరు హెచ్ఎస్‌బిసివారి అకౌంట్ హోల్డర్ అయివుంటే, అతను/ఆమె హెచ్ఎస్‌బిసితోవున్న కార్డుహోల్డర్ అకౌంటునుండి నిధులని క్రెడిట్ కార్డు అకౌంటుకి బదిలీ చేసేందుకు స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్ (శాశ్వత నిర్దేశన)ని ఇవ్వవచ్చును.
- ఇంటర్నెట్ బ్యాంకింగ్: కార్డుహోల్డర్ www.hsbc.co.in పై లాగ్ చేయడంద్వారా, క్రెడిట్ కార్డ్ బకాయి మొత్తాలను చెల్లించవచ్చు.
- ఇసిఎస్: కార్డ్‌హోల్డర్లు తమ చెల్లింపులని తిన్నగా, ఏ బ్యాంక్‌తోనైనా కల కార్డ్‌హోల్డర్ అకౌంట్‌కి డెబిట్ చెయ్యమని, హెచ్ఎస్‌బిసివారిని అధీకృతం చెయ్యవచ్చు. ఈ సదుపాయం కేవలం ముంబయి మరియు ఢిల్లీలో మాత్రమే కలదు.
- ఏటిఎం/ ఫోన్ బ్యాంకింగ్: కార్డ్‌హోల్డర్లు, తమ క్రెడిట్‌కార్డ్ బకాయి మొత్తాల గురించిన చెల్లింపులు చేసేందుకై, హెచ్ఎస్‌బిసితో గల తమ అకౌంటుని ఏటిఎం/ ఫోన్‌బ్యాంకింగ్ సదుపాయం ద్వారా ఆక్సెస్ చేసుకోవచ్చు.

ఇ) బిల్లింగ్ వివాదాల పరిష్కారం:

- కార్డుహోల్డర్ తన గతనెల అకౌంట్ స్టేట్‌మెంట్, అకౌంట్ స్టేట్‌మెంట్‌ని నిజంగా పొందడం ద్వారాను లెదా బ్యాంక్ వారి ద్వారా సదరు అకౌంట్ స్టేట్‌మెంట్ పంపిన 10 రోజుల తర్వాత, ఏది ముందైతే అది (ప్రిస్క్రైబ్ చెయ్యబడిన అవధి) పొందినట్లు పరిగణించబడుతుంది. సదరు అకౌంట్ స్టేట్‌మెంట్‌ని పొందినప్పుడు మరియు పైన పేర్కొన్న అవధికి 30 (ముప్పై) రోజులు మించకుండా, కార్డు హోల్డరు తన అకౌంట్ స్టేట్‌మెంట్‌లోని ఏవైనా తప్పులు, తొలగింపులు, అక్రమమైన అంశాలు, ఏవైనా తప్పుడు లేదా అనధీకృతమైన ట్రాన్సాక్షన్లతో సహా లేదా ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని, బ్యాంక్ వారికి రాతపూర్వకంగా తెలియజేస్తానని అంగీకరిస్తున్నాడు. ఒకవేళ కార్డుహోల్డరు బ్యాంక్ వారికి 30 (ముప్పై) రోజులలోగా తెలియపర్చడంలో విఫలుడైతే, అకౌంట్ స్టేట్‌మెంట్ మరియు దానిలోని ఎంట్రీలు అన్నీ కూడా, సదరు అంశాలు సరైనవన్న దానికి నిర్ణయాత్మకమైన నిదర్శనం మరియు దీనికి కార్డు హోల్డరు మరియు/లేదా సదరు కార్డు హోల్డరు కింద లేదా ద్వారా క్లెయిము చేస్తున్న వ్యక్తి బ ద్ధులై ఉంటారు. దీనికి మరే ఇతర నిదర్శనమూ అక్కర్లేదు మరియు అత్యంత తాజా ఐన స్టేట్‌మెంట్ తేదీ వరకు, బ్యాంక్ వారు ఏ ట్రాన్సాక్షన్ నుండైనా (దీనిలో అన్ని చార్జీలు, డామేజిలు మరియు ఏ రకపు నష్టాలు, పన్నులు, లెవీలు, జరిమానాలు, ఫీజులు లేదా భరించిన మరియు/లేదా సంభవించిన జరిమానాలు చేరి ఉంటాయి) విడుదల చేయబడతారు, ఈ విభాగం ప్రకారం కార్డుహోల్డరు నోటీసు ఇచ్చిన ట్రాన్సాక్షన్లను మినహాయించి.
- బిల్లింగ్‌లో అవకతవకలని రిపోర్ట్ చేసేందుకు, కార్డుహోల్డర్లు కస్టమర్ సర్వీస్ సెంటర్‌ని (నంబర్లు నెలవారీ స్టేట్‌మెంట్ వెనకవైపు లేదా www.hsbc.co.in వద్ద ఇవ్వబడి ఉంటాయి) లేదా ఈ కింది వారికి రాయండి: కె.సి. మహేష్, మేనేజర్, క్రెడిట్ కార్డ్ సర్వీసెస్,అంబాళ్ హౌస్, 620, అణ్ణా సాలై, చెన్నై 600 006. మీకున్న ఇబ్బందులని పై అధికారులకి విన్నవించుకోవాలంటే, వాటిని శ్రీమతి సత్యా శ్రీనివాసన్, నోడల్ ఆఫీసర్, ద హాంగ్ కాంగ్ అండ్ షాంఘై బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, నం. 96, డా. రాధాకృష్ణన్ సాలై, మైలాపూర్, చెన్నై 600 004కి రాయండి. రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియావారు ఒక ఓంబడ్స్‌మన్‌ను నియుక్తం చేశారు. హెచ్‌ఎస్‌బిసి వారిచే ఇప్పటికే పరిష్కరించబడని కస్టమర్ల ఇబ్బందులేవైనా ఉంటే, వాటిని పరిష్కరించడానికి వీరిని సంప్రదించవచ్చు. కస్టమర్‌కి 60 రోజులలోగా ప్రతిస్పందన లభించకపోతేను లేదా అతనికి ప్రతిస్పందనతో సంతృప్తి కలగకపోతేను, అతను ఓంబడ్స్‌మన్‌ని సంప్రదించవచ్చు.

## 4. డిఫాల్ట్ (లోపం)

- ఒకవేళ ఏదైనా డీఫాల్ట్ జరిగితే (ఒకవేళ చెల్లింపు బకాయితేదీలోగా కనీస బకాయి మొత్తం చెల్లించబడకపోతే, లేదా కార్డ్‌హోల్డర్ అంగీకారంలోని ఏదైనా క్లాజు (అంశం)కి భంగం జరిగినా, సమయోచితంగా, క్రెడిట్ కార్డు అకౌంటుపై ఉన్న బకాయి మొత్తాలని చెల్లించమంటూ, కార్డుహోల్డర్‌కి, పోస్టుద్వారా, ఫ్యాక్సు ద్వారా, ఈ-మెయిల్ ద్వారా, ఎస్‌ఎంఎస్ మెసేజింగ్ ద్వారా, మరియు/లేదా గుర్తుచేయడానికి, ఫాలో అప్ చేయడానికి, మరియు బాకీ మొత్తాలని సేకరించడానికి నియమించబడిన తృతీయ పక్షాల ద్వారా, రిమైండర్లు(జ్ఞాపికలు) పంపించబడతాయి. ఆ విధంగా నియమించబడిన ఏ తృతీయ పక్షమైనా, అప్పులు సేకరించడం గురించి ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబిఏ) వారి నియమపాలనని ఆచరించాలి.
- ఒకవేళ కార్డుహోల్డర్ మరణిస్తే, బాకీ మొత్తాలని రాబట్టుకోవడం:

  బకాయి ఉన్న మొత్తమంతా (బిల్లు చె య్యబడని ట్రాన్సాక్షన్లతో సహా) వెంటనే చెల్లింబడవలసి వస్తుంది మరియు హెచ్‌ఎస్‌బిసి వారికిచెల్లించబడాలి. హెచ్‌ఎస్‌బిసి వారు ఈ పూర్తి బకాయి మొత్తాన్ని కార్డు హోల్డరు ఆస్తి నుండి సేకరించుకునే హక్కు కలిగివుంటారు.

- రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి మార్గదర్శన సూత్రాల ప్రకారం, మేము మా క్రెడిట్ కార్డ్ హోల్డర్లకు సంబంధించిన క్రెడిట్ సమాచారాన్ని క్రెడిట్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో (ఇండియా)లిమిటెడ్ (సిఐబిఐఎల్) వారికి నెలవారీగా అందజేస్తూ ఉంటాము. ఈ సమాచారం గత నెల చివర ఉన్న స్థితిని చూపిస్తుంది మరియు దీనిలో క్రెడిట్ కార్డ్ అకౌంట్ సక్రమంగా ఉందా లేదా అక్రమంగా ఉందా అన్న సమాచారం కూడా ఉంటుంది. ఒకవేళ అటువంటి రిపోర్ట్ చేసినప్పుడు క్రెడిట్ కార్డ్ అకౌంట్ డెలిక్వెంట్ (సక్రమంగా లేకపోతే) అయితే, మరియు సదరు అకౌంటు క్రమేణా క్రమబద్ధం చేయబడితే, సదరు అకౌంటు స్థితిని తర్వాతనే, మరుసటి నెల రిపోర్టింగ్ చేసే సమయంలోనే అప్‌డేట్ చేస్తారు. సిఐబిఐఎల్ ప్రకారం, కస్టమర్ స్థితిలోని అన్ని మార్పులనూ గరిష్టంగా 30 రోజులలోగా అప్‌డేట్ చెయ్యాలి. సిఐబిఐఎల్‌తో ఎటువంటి ప్రతికూలమైన క్రెడిట్ చరిత్ర లేకుండా ఉండేందుకై, క్రెడిట్ కార్డుహోల్డర్లు తమ కార్డు అకౌంటుపై, ఎటువంటి మొత్తమూ బాకీ లేకుండా ఉండేలా నిర్ధారించుకునేందుకు, సమయానికి చెల్లింపులు చేస్తూ ఉండాలి.

## 5. టెర్మినేషన్ (సమాప్తి చెయ్యడం)

- మీరీ అగ్రిమెంట్‌ని (అంగీకారాన్ని) ఏ సమయంలోనైనా, హెచ్‌ఎస్‌బిసివారికి లిఖిత పూర్వకంగా నోటీసు ఇచ్చి, క్రెడిట్ కార్డుని మరియు ఏ ఇతర అదనపు కార్డులని అనేక ముక్కలుగా కత్తిరించడం ద్వారాను మరియు ఏవైనా బకాయి మొత్తాలుంటే అవన్నీ పూర్తిగా చెల్లించడం ద్వారాను చెయ్యవచ్చు. ఈ అంగీకారం అదనపు క్రెడిట్ కార్డు వాడుకకి సంబంధించినా, అదనపు కార్డు వాడుకని హెచ్‌ఎస్‌బిసివారికి లిఖిత పూర్వకంగా నోటీసు ఇచ్చి ఆపెయ్యవచ్చు. అదనపు క్రెడిట్ కార్డుని అనేక ముక్కలుగా, మాగ్నెటిక్ స్ట్రిప్‌ద్వారా, కత్తిరించడం ద్వారా, నాశనం చెయ్యండి.
- హెచ్‌ఎస్‌బిసివారు తమ వివేచన ప్రకారం మీ క్రెడిట్ కార్డు (లు)/యాడ్-ఆన్ కార్డు(లు) పై ఉన్న బకాయి మొత్తాన్ని, ఎటువంటి కారణమూ ఇవ్వకుండానే, రాబట్టుకోవచ్చు. హెచ్‌ఎస్‌బిసివారు సదరు బకాయి మొత్తాన్ని రాబట్టుకోవాలనుకునే సందర్భంలో, ఈ పూర్తి బకాయి మొత్తాన్ని చెల్లించేందుకు హెచ్‌ఎస్‌బిసివారు మీకు సబబైన నోటీసు (సమయం) ఇస్తారు.
- ఈ పై షరతులు, నిబంధనలలో పేర్కొన్నవాటికి విరుద్ధంగా ఏదీ లేకపోతే, హెచ్‌ఎస్‌బిసి వారు మీ క్రెడిట్ కార్డు అకౌంటు పైన లేదా క్రెడిట్ కార్డుపై/యాడ్-ఆన్ కార్డుపై జారీచేసిన లిమిట్‌ని, ఎటువంటి కారణమూ ఇవ్వకుండా రద్దు చెయ్యవచ్చును. ఒకవేళ హెచ్‌ఎస్‌బిసి వారు, ఈ క్లాజు యొక్క నిబంధనల ప్రకారం, మీ క్రెడిట్ కార్డు అకౌంటు పైన లేదా క్రెడిట్ కార్డుపై/యాడ్-ఆన్ కార్డుపై జారీచేసిన లిమిట్‌ని రద్దు చేస్తే, హెచ్‌ఎస్‌బిసి వారు సదరు క్యాన్సలేషన్ (రద్దు చెయ్యడం) గురించి మీకు తెలియజేస్తారు.
- ఏ కారణాల వల్లనైనా అంగీకారం (ఒప్పందం) సస్పెన్షన్/రద్దు చేయబడ్డా లేదా క్రెడిట్ కార్డుహోల్డర్ దివాలా తీసినా లేదా మరణించినా, క్రెడిట్ కార్డు అకౌంటుపైన గల పూర్తి బకాయి మొత్తం, అమలు చేయబడిన, కానీ ఇంకా క్రెడిట్ కార్డు అకౌంటుకి ఛార్జి చెయ్యబడని, క్రెడిట్ కార్డు ట్రాన్సాక్షన్ల బకాయి మొత్తంతో సహా, తక్షణమే హెచ్‌ఎస్‌బిసి వారికి బకాయి ఉంటుంది మరియు పూర్తిగా చెల్లింపబడాలి. హెచ్‌ఎస్‌బిసి వారు బకాయి మొత్తాలని అన్ని ఖర్చులు, చట్టసంబంధిత ఛార్జీలు, ఫైనాన్స్ ఛార్జీలు మరియు మరణం సంభవించిన క్రెడిట్ కార్డుహోల్డరు ఆస్తినుండి వడ్డీలను వసూలు చేసుకోవచ్చు, ఆకాలంలో అమలులో ఉండే రేట్లలో, వారు సదరు బకాయి మొత్తాలు వసూలు చేసుకునేంతవరకు ఫైనాన్స్ ఛార్జీలు మరియు ఇతర ఛార్జీలను వసూలు చేయడం కొనసాగిస్తారు.

- హెచ్ఎస్‌బిసి వారు ఇచ్చిన ఈ కింద ఇవ్వబడిన ఏ సూచనైనా, హెచ్ఎస్‌బిసి వారికి మీరు గతంలో ఇచ్చిన మీ చిరునామాకి పోస్టు చేసిన ఏడు రోజులలోగా మీచే పొందబడిందని పరిగణించబడుతుంది.
- క్రెడిట్ కార్డుని సమాప్తం చెయ్యడం, క్రెడిట్ కార్డు వాడకం మరియు/లేదా క్రెడిట్ కార్డు నంబరుద్వారా అందజేయబడిన సదుపాయాలనన్నిటినీ విరమించేందుకు కారణమవుతుంది.

## 6. కార్డు పోగొట్టుకోవడం/దొంగిలించబడడం/దురుపయోగం చెయ్యబడడం

ఎ) ఒకవేళ క్రెడిట్ కార్డు పోగొట్టుకోబడ్డా/దొంగిలించబడ్డా, కార్డుహోల్డరు వెంటనే దీనిగురించి రాతమూలకంగాను లేదా కస్టమర్ సర్వీస్ సెంటర్‌ని కాల్ చెయ్యడం ద్వారాను, రిపోర్ట్ చెయ్యాలి.

బి) కార్డుహోల్డర్, పోగొట్టుకోవడం/దొంగిలించబడడం/దురుపయోగం గురించి హెచ్ఎస్‌బిసికి రిపోర్ట్ చేసిన తర్వాత మాత్రమే, తన తన క్రెడిట్ కార్డుపై ఏవైనా ట్రాన్సాక్షన్లు జరిగితే, బాధ్యుడు కాడు.

సి) పైన చూపించిన (ఎ)లో ఉదహరించబడినట్లుగా, కార్డుహోల్డరు హెచ్ఎస్‌బిసివారికి రాతపూర్వకంగా రూఢిచెయ్యాలి. పోలీసులకి ఇచ్చిన మరియు వారిచే అందినట్లుగా ధృవీకరించబడిన ఫిర్యాదు కాపీని, రాత పూర్వకంగా ఇచ్చిన ధృవీకరణతో జతపరచాలి.

డి ) ఒకవేళ కార్డుహోల్డరు కనక తదుపరి ఈ కార్డుని తిరిగి పొందడం జరిగితే, అలా తిరిగిపొందిన కార్డుని వాడకూడదు. దానిని దాని మాగ్నటిక్ స్ట్రిప్ గుండా, అనేక ముక్కలుగా కత్తిరించడం ద్వారా, కార్డుని నాశనం చేయాలి.

## 7. వెల్లడులు

- కార్డుహోల్డరు, హెచ్ ఎస్‌బిసి వారు తన అకౌంటుని గురించిన వివరాలను, ఏవైనా యాడ్-ఆన్ కార్డ్ హోల్డర్ (ల) వివరాలతో సహా, బ్యాంక్ వారిద్వారా ఏ రకపు మద్దతు సేవలను ఉపయోగించునే ఉద్దేశం కోసమైనా, ఏ తృతీయ పక్షాలకైనా ఇచ్చేందుకు, ఎటువంటి ప్రత్యేకమైన అంగీకారమూ లేకుండాను లేదా అతని/ ఆమె ఏ ఇతర యాడ్-ఆన్ కార్డ్‌హోల్డర్ల అధీకృతం లేకుండాను, హెచ్ఎస్‌బిసి వారి హక్కుని ఒప్పుకుంటున్నారు.
- కార్డుహోల్డర్ మరింత ఒప్పుకుంటున్న విషయం ఏమిటంటే, కార్డుహోల్డర్ తన బాధ్యతలని నిర్వర్తిస్తున్నప్పుడు ఎటువంటి డీఫాల్ట్‌నైనా చేసివుంటే దాన్ని గురించిన సమాచారంతో సహా, దీనిని హెచ్ఎస్‌బిసి వారు సముచితమని మరియు అవసరమని పరిగణిస్తేను, సమయోచితంగా హెచ్ఎస్‌బిసివారిచే నిర్ణయించబడిన ప్రస్తుతం ఉన్న లేదా భవిష్యత్తులోని క్రెడిట్ బ్యూరోలు/ క్రెడిట్ రెఫరెన్స్ ఏజెన్సీలతో, కార్డ్‌హోల్డర్/యాడ్-ఆన్ కార్డ్‌హోల్డర్ (లు)కి సంబంధించిన సమాచారాన్ని పంచుకుంటానని. అందువల్ల కార్డుహోల్డరు తన సమ్మతినిస్తున్నాడు/సమ్మతిస్తోంది మరియు సదరు క్రెడిట్ బ్యూరోలు/క్రెడిట్ రెఫరెన్స్ ఏజెన్సీలకి సమాచారాన్ని వెల్లడి చేస్తానని యాడ్-ఆన్ కార్డుహోల్డర్ల నుండి సమ్మతిని పొందానని ధృవీకరిస్తున్నాడు/ స్తోంది. అటువంటి సంస్థలు ఇంకా ప్రోసెస్ చేయబడిన సమాచారాన్ని లేదా డేటాని లేదా ఉత్పాదనలని బ్యాంక్‌లకి/ ఆర్థిక సంస్థలకి మరియు ఇతర క్రెడిట్ దాతలకి లభ్యపరచవచ్చు.
- ఇంకా, కార్డ్‌హోల్డర్ హెచ్ఎస్‌బిసి వారిని తనకి మరియు యాడ్-ఆన్ కార్డుహోల్డర్ (ల)కి సంబంధించిన సమాచారాన్ని లేదా డేటాని వాడుకునేందుకు, కార్డుహోల్డర్‌కి/యాడ్-ఆన్ కార్డ్‌హోల్డర్‌కి హెచ్ఎస్‌బిసి వారి ఉత్పాదనల మరియు సేవల ఆఫర్‌కి సంబంధించినంత వరకు, అది అతను/ఆమెచే లేదా మరేవిధంగానైనా ఇవ్వబడినా సరే, అధీకృతం చేస్తున్నాడు/చేస్తోంది.
- హెచ్ఎస్‌బిసివారు కార్డుహోల్డర్‌కి సంబంధించిన క్రెడిట్ చరిత్ర/తిరిగి చెల్లింపుకి సంబంధించిన సమాచారాన్ని, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీస్ (రెగ్యులేషన్) చట్టం, 2005కి సంబంధించిన వరకు, ఒక క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీకి (ప్రత్యేకించి ఆర్‌బిఐచే అధీకృతం చేయబడినది) కూడా అందజేయవచ్చు.

## మరిన్ని వివరాలకై, దయచేసి మా కస్టమర్ సర్వీస్ సెంటర్‌ని ఈ కింది చోట్ల సంప్రదించండి

• అహ్మదాబాద్ : 9898377373 • బెంగళూరు : 25589696
• చండీఘర్ : 9876927373 • చెన్నై : 43419696
• కోయంబత్తూరు : 984477373 • గుర్‌గాంవ్ : 9910797373
• హైద్రాబాద్ : 23358787 • ఇండోర్ : 9893277373
• జైపూర్ : 9928037373 • జోధ్‌పూర్ : 9928037373
• కొచ్చి : 9895477373 • కోల్‌కతా : 22438686
• లక్నో : 9935097373 • లూధియానా : 9876927373
• ముంబయి : 66800001 • మైసూరు : 9980927373
• నాగపూర్ : 9860107373 • న్యూఢిల్లీ : 23739696
• నోయిడా : 9910797373 • పాట్నా : 9931337373
• పూణే : 66028686 • రాయపూర్ : 9893277373
• త్రివేంద్రం : 9895477373 • వడోదరా : 9898377373
• విశాఖపట్టణం : 9849677373

## డు నాట్ కాల్ సర్వీసెస్

అప్పుడప్పుడు, హెచ్ఎస్‌బిసివారు, తమ కార్డుహోల్డర్లకి చెప్పుకోదగ్గ ప్రయోజనాలను కల్పించే, తమ వివిధ విశేషతలని/ఉత్పాదనలని/ప్రొమోషనల్ ఆఫర్ల గురించి వర్తమానం చేస్తారు మరియు అలా చేసేందుకై తృతీయ పక్షాల సేవలను ఉపయోగించుకోవచ్చు. ఒకవేళ మీరు కనక అటువంటి ప్రయోజనాల గురించి టెలిఫోన్ కాల్స్/ఎస్ఎంఎస్‌ల ద్వారా సమాచారం పొందకూడదని అనుకుంటే, మీరు ''డు నాట్ కాల్ సర్వీసెస్''కి సబ్‌స్క్రైబ్ చేయవచ్చు. దయచేసి ఈ కింద ఇవ్వబడిన ఫారాన్ని నింపి డైరెక్ట్ రెస్పాన్స్ సెల్, హెచ్ఎస్‌బిసి, పి.ఓ.బాక్స్ 631, ముంబయి జి.పి.ఓ, ముంబయి 400 001కి పంపించండి. మీ అభ్యర్థనని పొందిన 30 రోజుల లోగా, అది నిర్వర్తించబడుతుంది.

పేరు: ____________________

మొదటి | మధ్య | చివరి

నగరం: ____________________

దయచేసి కనీసం ఈ కిందివాటిలో ఒక సంప్రదింపు నంబర్ని ఎంటర్ చెయ్యండి.

టెలిఫోన్ నం: 0 ______ ____________
(ఎస్‌టిడి కోడ్)

మొబైల్ నం: 0 ____________

ద హాంగ్‌కాంగ్ అండ్ షాంఘై బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ వారిచే జారీ చెయ్యబడింది.
హాంగ్‌కాంగ్ ఎస్ఏఆర్‌తో పరిమితమైన లయబిలిటీతో ఇన్‌కార్పొరేట్ చేయబడింది.